తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
10 మే 2024
సంపుటి : 01
సంచిక : 342
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి

- రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర
- రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం
- అందుకే ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు
- కాంగ్రెస్ అందుకు వ్యతిరేకంగా పోరాడుతోంది
- పేదలకు అండగా ఒక్కో మహిళ కాతాలో లక్ష జమ చేస్తాం
- నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ ఉద్ఘాటన

తరంగాలు-మెదక్,

ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తున్నాయని -మిగతా 2 లో

## పార్లమెంట్‌లో కెసిఆర్ సైనికులు ఉండాలి

- అప్పుడే తెలంగాణ గళం వినిపిస్తుంది
- మల్కాజిగిరి ప్రచారంలో కెటిఆర్



తరంగాలు-హైదరాబాద్,

కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ -మిగతా 2 లో

## పద్మవిభూషణుడు మన చిరంజీవి



- రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం
- అట్టహాసంగా పద్మ పురస్కారాలు
- చిరుకు పలువురు ప్రశంసలు

తరంగాలు-న్యూఢిల్లీ,

మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. -మిగతా 2 లో



## ముగిసిన పట్టబద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

-నేడు నామినేషన్ల పరిశీలన..27న ఎన్నిక

వరంగల్,

నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది.13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. అయితే గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఆర్‌ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈన -మిగతా 2 లో

## రాహుల్ పిల్ల చేష్టలు.... మోడీ గ్యారెంటీల మధ్య పోటీ

- కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది
- తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుస్తున్నాం
- భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు



తరంగాలు-భువనగిరి,

రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 -మిగతా 2 లో



## ఏమీ చేయని బిజెపికి ఓటెందుకు వేయాలి

- భూములు లాక్కున్న వెంకట్రామిరెడ్డి అవసరమా
- నర్సాపూర్ సభలో సిఎం రేవంత్ విమర్శలు

తరంగాలు-మెదక్,

బీజేపీ పదేళ్లు దేశంలో అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించని బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలని నిలదీశారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా రాముడి పేరుతో రాజకీయాలు చేస్తోందని అన్నారు. నర్సాపూర్‌లో గురువారం కాంగ్రెస్ జనజాతర సభ జరిగింది. ఈ సభలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. దుబ్బాక ప్రజలకు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏం చేయలేదని మండిపడ్డారు. ఆయన మీద నమ్మకంతో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిపిస్తే -మిగతా 2 లో



## కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇడి అఫిడవిట్

- ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు
- రాజ్యాంగం కల్పించిన హక్కు కూడా కానేకాదు

తరంగాలు-న్యూఢిల్లీ,

మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన -మిగతా 2 లో

# పార్లమెంట్‌లో కెసిఆర్ సైనికులు ఉండాలి

(మొదటి తరువాయి)

కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. కేసీఆర్ ఢిల్లీకి పోయి 32 పార్టీలకు చెందిన 272 మంది ఎంపీలను ఒప్పించి 2014లో కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాంబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు

# ఏమీా చేయని బిజెపికి ఓటెందుకు వేయాలి

(మొదటి తరువాయి)

ప్రజలను మోసం చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేస్తున్నారని అన్నారు. దుబ్బాకలో ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే రఘునందన్‌రావును మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఆయనకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజల భూములు లాక్కున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ తరపున ఎంపీగా పోటీలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ÷ఔనిర్వాసితులను మోసం చేసిన వెంకట్రామిరెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు గుర్తుకొస్తాడని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని ఉద్ఘాటించారు. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం దేవుడి పేరును వాడుకోవద్దని హితవు పలికారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ అడిగితే.. మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అడిగితే మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు గుప్పించారు

# కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇడి అఫిడవిట్



(మొదటి తరువాయి)

దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజీవ్రాల్... ఈ తరహా పద్ధతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది. ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజీవ్రాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది. అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా.. వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజీవ్రాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది.ఆ క్రమంలో అరవింద్ కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వవద్దంటూ.. సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ.. అరవింద్ కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ.. ÷ళ్లపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే

# రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి

(మొదటి తరువాయి)

మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముందు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని



తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రేమిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు. దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దేశంలోని నిరుపేదలు ఎంత మంది ఉన్నారో వారందరి పేరు మీద జాబితా తయారు చేయబడుతుందని అన్నారు.ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళను ఎంపిక చేసి ఆమెకు రూ. లక్ష డిపాజిట్ చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ అకౌంట్ లో రూ. 8500 జమ చేయబడతాయని తెలిపారు. చదవు కోసం ఇంటి ఖర్చుల కోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కదెబ్బతో దేశంలోని పేదరికాన్ని తరిమేసిన వాళ్లమౌతామని తెలిపారు. మోదీ కోట్ల మంది ఉవకులను నిరుద్యోగులను చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టీం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అములు చేస్తామని చెప్పారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడించి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఇన్ చార్జి దీప దాస్ మున్సి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు.

# పద్మవిభూషణుడు మన చిరంజీవి

(మొదటి తరువాయి)

కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ..ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన విశ్వంభర మూవీతో ప్రేక్షకులను పలకరించనున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్ర దర్శకుడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తుంది. ఈషా చావ్లా, సురభి వంటి యంగ్ హీరోయిన్స్ సైతం జాయిన్ అయ్యారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. 2024 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే! వారిలో 67 మందికి ఏప్రిల్ 22వ తేదీన పద్మ అవార్డుల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయగా.. మిగిలిన 65 మందికి గురువారం సాయంత్రం ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువు కేంద్రమంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించారు. అసాధారణమైన విశిష్ట సేవకు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉండటం విశేషం. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డు అందుకోవడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ పిల్ల చేష్టలు.. మోడీ గ్యారెంటీల మధ్య పోటీ

(మొదటి తరువాయి)

ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి- దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్ఠంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ముగిసిన పట్టబద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

(మొదటి తరువాయి)

ఈ స్థానానికి షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసి, రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ, తమకు మద్దతివ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# మాదిగలను వంచిస్తున్న మందకృష్ణ

**- మాదిగల మద్దతు కడియం కావ్య కే**
**- తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ**



తరంగాలు న్యూస్ తొర్రూరు...
దళితుల పట్ల విషం చిమ్ముతున్న బిజెపికి మద్దతుగా నిలుస్తున్న మందకృష్ణ మాదిగలను వంచిస్తున్నాడని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ దుయ్యబట్టారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కు మద్దతుగా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ..... బిజెపి పాలనలో దళితులు, నిమ్న వర్గాలపై అమానుషంగా దాడులు జరుగుతున్నాయని, దళితుల హక్కులకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపికి నిస్సిగ్గుగా మందకృష్ణ మద్దతు పలకటం ఆత్మహత్యా సదృశ్యమన్నారు. ప్రధాని మోడీ వరంగల్ కు వచ్చి మందకృష్ణను కౌగిలించుకోగానే మాదిగలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. పదివేల పాటు అధికారాన్ని అనుభవించిన బిజెపి ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని మందకృష్ణకు లేదని, అది జరిగితే ఆయన దుకాణం మూతపడుతుందని బాగా తెలుసునన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరగడంలో కడియం శ్రీహరి పాత్ర మరువలేనిదన్నారు. ఆ సమయంలో కడియం శ్రీహరి సహాయం పొందిన మందకృష్ణ ఆయనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కడియం శ్రీహరి అన్నివేళలా మాదిగల సంక్షేమానికి కృషి చేశాడని, దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపాడని గుర్తు చేశారు. 59 ఎస్సీ కులాల్లో ఒకటైన బైండ్ల సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా కడియం శ్రీహరి కుమార్తె కావ్య కు అవకాశం వస్తే అక్కసు వెలగక్కడం సిగ్గుచేటన్నారు. మోత్కుపల్లి నరసింహులు, మందకృష్ణలు మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేలా వ్యవహరిస్తున్నారని, వారి తీరును మాదిగ సమాజం గమనిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అనాదిగా దళిత పక్షపాత పార్టీ అని, వర్గీకరణ చేయాలని గతంలో ఉషా మేరా కమిటీ వేసింది కాంగ్రెస్ పార్టీయేని గుర్తు చేశారు. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యం గెలిపించుకోవాల్సిన బాధ్యత మాదిగలపై ఉందని స్పష్టం చేశారు. మందకృష్ణ కడియం శ్రీహరి, కావ్య పై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాదిగ సంఘాల మహాకూటమి కార్యదర్శి కళ్యాణి ప్రేమ్ రాజ్ మాదిగ, ప్రచార కార్యదర్శి సుంచు లింగన్న, ప్రధాన సలహాదారు సంగీతపు రాజలింగం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధర్మారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దేశాన్ని అమ్మకానికి పెడుతాడు

**-బిజెపి పాలన రాక్షస పాలన....**
**-దేశంలో అన్ని మతాల వారు జీవించవచ్చు..**
**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముత్తినెని సోమేశ్వర రావు....**



తరంగాలు న్యూస్ తొర్రూర్.
బిజెపికి ఓటు వేస్తే మన భవిష్యత్తుకు మనమే గోతి తీసుకున్న వాళ్లమవుతామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వర రావు అన్నారు.మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణ కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలలో విలుకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు నెలలో కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు.బిజెపికి ఓటు వేస్తే మన భవిష్యత్తుకు మనమే గోతి తీసుకున్న వాళ్లమవుతామని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని, ఓటు హక్కును రద్దు చేస్తారని తెలిపారు.దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా, కడియం కావ్య మెజార్టీ కోసం పనిచే యాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ దేశాన్ని విచిన్నం చేస్తూ విద్వేషాన్ని రెచ్చగొడుతూ మనుషుల్ని కులాలుగా మతాలుగా ప్రాంతాలుగా విడదీసి రాక్షస పాలన సాగిస్తున్నాడు,నరేంద్ర మోడీ దేశాన్ని అమ్మకానికి పెడుతున్నాడు, దళితులు, పేదలు, క్రిస్టియన్ లు, ముస్లింలు, మహిళలు అంటే గిట్టదు అని, ఈ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి మన రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని ముత్తినేని సోమేశ్వర రావు అన్నారు.అదేవిధంగా రాహుల్ గాంధీ మాత్రమే భారతదేశాన్ని ప్రగతి బాటలో ముందుకు నడుపుతారు అని, బి.ఆర్ అంబేద్కర్ శక్తి ఏంటో మనం చూపించాలి అని, మీ ఇంటి అడ బిడ్డ కవ్యను ఆశీర్వదించాలని ముత్తీనేని సోమేశ్వర రావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రాజ్,బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నలమస సమ్మయ్యా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి విజయం ఖాయం

**-భయంతోనే మోడీ మాట్లాడుతున్నారు**
**-శంకరమ్మ సహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక**
**-ఆమెకు తగిన ప్రాధాన్యం ఉంటుందన్న ఉత్తమ్**



తరంగాలు–హైదరాబాద్,
తెలంగాణకు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. భాజపా, భారస ..తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల విషయంలో జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు భాజపా ఏమీ చేయలేదు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది. దానిని జీర్ణించుకోలేకే భాజపా ఏదేదో మాట్లాడుతోంది. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఈ ఎన్నికల్లో మేం అద్భుత విజయం సాధించడం ఖాయం. మా పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని అనేక సర్వేలు చెబుతున్నాయని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్దాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు.

## బసవజయంతిని విజయవంతం చేయండి



తరంగాలు / పాలకుర్తి
పాలకుర్తి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం పరిసరాలలోని సోమనాధ స్మృతివనంలో సోమనాధ కళాపీఠం ఆధ్వర్యంలో నేడు జరిగే 891వ బసవ జయంతి ని విజయవంతం చేయాలని సోమనాధ కళాపీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ గురువారం పత్రిక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై బసవేశ్వరుడికి నీరాజనం పలకాలని కోరారు.

## హిందూజనాభా తగ్గుతోంది

**-రాజాసింగ్ ఆవేదన**



తరంగాలు–సూర్యాపేట,
పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇంకా 4 రోజుల సమయమే ఉండటంతో రాజకీయ పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. సూర్యాపేటలో గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో హిందూ జనాభా 7శాతం తగ్గి, ముస్లిం జనాభా 43శాతం పెరిగిందని అన్నారు. భారత్ ఇస్లాం కంట్రీగా మారే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక ముస్లిం జన సంఖ్య పెరుగుదలపై ప్రత్యేక చట్టం తెస్తామని ఉద్ఘాటించారు. మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. కవ్వింపు చర్యలకు పాల్పడితే తమ సత్తా ఏంటో చూపిస్తామని మందలించారు. మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని రాజాసింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించండి.

**-కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల క్రాంతి....**



తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :-
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా వెంకటాపురం మండలంలోని ఎదిర గ్రామ పంచాయతీ లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ గడప గడపకు విస్తృతప్రచారం చేయడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల క్రాంతి మాట్లాడుతూ గత గడిచిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా మండలంలోనే మొదటి లీడ్ సాధించిన పంచాయతీ ఎదిర అని, స్థానిక ప్రజలు అంతా ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించండి అని కోరారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్త ని పార్టీ గుర్తు పెట్టుకుంటుంది అని, ప్రజలకి న్యాయం జరగాలంటే పోరిక బలరాం నాయక్ ని గెలుపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి తో పాటు గా మాజీ సర్పంచ్ కారం కన్నయ్య,ఎడ్ల గంగరాజు,పర్శిక సుధాకర్,గొంది సతీష్,రజిత, జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీ లో చేరికలు..

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**
**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



తరంగాలు–మల్హర్ రావు
మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పలువురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో, రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీదర్ బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఈనెల 13 తేదీ రోజున చేతి గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి అశోక్, యాద గట్టయ్య, చిగురు సదానందం, చెంద్రమొగిలి, సోషల్ మీడియా ఇంఛార్జి నస్పురి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

కాంగ్రెస్ లో చేరికల పరంపర కొనసాగుతోంది. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వైరా నియోజకవర్గ సింగరేణి మండలం గాదేపాడు నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలోకి ఆకర్షితులు అవుతున్నారని ఒక్క కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని భావించి భారీగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలసి కట్టుగా పని చేసి ఖమ్మం లోక్ సభ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బి. ఆర్.యస్. పార్టీ సర్పంచ్ : కేతు స్వప్నసూర్యకుమార్, ఉప సర్పంచ్ జబ్బ కోటమ్మ తో పాటు మిగతా వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు. మద్దెబోయిన సత్యనారాయణ,సోమనబోయిన రాంబాబు,పండగ చిన్న వెంకన,నన్నెబోయిన వెంకటేశ్వర్లు, సోమనబోయిన రమేష్,పండగ అంజయ్య,మేకల చిన్న నారాయణ,మేడిద వెంకటేశ్వర్లు ,పిండి వెంకన్న,




నన్నెబోయిన సమ్మయ్య, నన్నెబోయిన రమేష్, షేక్. ఫిరోజ్, నన్నెబోయిన సురేష్, నన్నెబోయిన శేఖర్,మేకల గోవిందు,పెద్దబోయిన రాములు ,దోడ్డ ఉపేందర్,మేకల రామారావు, మేకల వెంకన్న ,మేకల సురేష్,మేకల ఉపేందర్, మేకల భిక్షం ,భూక్యా బావుసింగ్,భూక్యా సోమ్లా, గంగుల నర్సయ్య, గంగుల సురేష్,జక్కుల సురేష్ ,గంగుల సతీష్, గంగుల సందీప్,గంగుల రమేష్ ,గుగులోతు శివశంకర్, నన్నెబోయిన లింగయ్య, నన్నెబోయిన శ్రీను, నన్నెబోయిన అంజయ్య, నన్నెబోయిన రాములు ,నన్నెబోయిన వెంకటేశ్వర్లు, నన్నెబోయిన కోటి ,నన్నెబోయిన ఉపేందర్, భూక్యా సోమ్లా,షేక్.పెంటు సాహెబ్,షేక్. సలీం సాహెబ్,కుంజ భద్రయ్య,కుంజ లక్ష్మయ్య, మద్దెబోయిన తిరుపయ్య, పండగ రామన్న,రాయల మధవరావు,మేకల జంపయ్య,భూక్యా రాంబాబు,షేక్. సైదులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఈ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ దాసరి దానియల్, జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ యస్.డి. హుస్సేన్, భూక్యా కళియా, దానోజు రాజేంద్రప్రసాద్, యం.డి. అన్వర్ పాషా, ఎన్. భూషయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు కేళోతు పంతులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం గెలుపు బాటలో ఇండియా నాయక్

**-ఆశాభావ వ్యక్తం చేసిన మహాబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్**





తరంగాలు /మహబూబాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్లో పోరిక బలరాం నాయక్ విజయాన్ని ఆకాంసిస్తూ వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని రైతులకు మరియు వ్యవసాయ కార్మికులకు జిల్లా అధికార ప్రతినిధి అందరివాడు భూక్యా బాలు నాయక్ వేడుకొన్నారు అలాగే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు వారి వెంట యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్ నాయక్, జి.వేణు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు యస్.కె. భాసిరుద్దీన్ యూత్ సబ్యులు భూక్యా సురేష్ నాయక్, తేజవత్ ఉదయ్, రూపురెడ్డి నవీన్ రెడ్డి, జైవాసు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు

## ఖమ్మం పౌర సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**-ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి**
**-ఖమ్మం లోక్సభ సభ్యులు రఘురాం రెడ్డి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో పౌర సమితి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం లోక్సభ అభ్యర్థి రఘురాంరెడ్డి తో పాటు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ సంఘ కార్యక్రమాలకు అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. తనని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని మనసు రఘురామిరెడ్డి అని, సేవ దృక్పథం నిజాయితీగల రఘురామిరెడ్డిని మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేబీ మద్దినేని స్వర్ణకుమారి, మద్ది రెడ్డి నిరంజన్ రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు, పౌరసమితి ఆహ్వాన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపు ముదిరాజుల అభివృద్ధి కి మలుపు

**-ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ, వద్దిరాజు రవిచంద్ర**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

తనను గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కోణార్క్ హెూటల్ లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో నామ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు. కేసీఆర్ బీసీ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండో సారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధు , ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు , కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం

**-సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయితో కలిసి ఓట్ల అభ్యర్థన**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తల్లాడ

కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం తల్లాడ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చెన్నూరు, కలకోడిమ, కుర్నవల్లి, పాత పినపాక, తల్లాడ, మల్లారం గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, విద్య, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. బీఆర్ ఎస్, బీజేపీ లు జన సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు. పదేళ్ళు పాలించినప్పటికీ ఏమీ చేయలేదని అన్నారు. వాళ్లు దోచుకోవడమే సరిపోయిందని, కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పుల భారం వేసి పోయాడని అన్నారు. బీజేపీ రాములోరి పేరిట రాజకీయాలు చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చకొడుతోందని అన్నారు. ప్రజా సేవ చేయడం కోసం పోటీ చేస్తున్నానని, ఒక అవకాశం ఇచ్చి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**నాకంటే ఎక్కువ మెజారిటీ అందించాలి..: ఎమ్మెల్యే రాగమయి**



అసెంబ్లీ ఎన్నికలప్పుడు తాను పోటీ చేయగా.. నియోజకవర్గ ప్రజలు ఎంతగానో ఆదరించి, మంచి విజయాన్ని అందించారని.. అంతకు మించిన మెజారిటీని ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. కొద్దికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ఎన్నికల కోడ్ ముగిశాక మిగతా పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటించి రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంల్లో సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు పసుమర్తి చందర్ రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పసుమర్తి మోహన్ రావు, మాచర్ల భారతి, మాదాల వెంకటేశ్వర్, శ్రీ రామ్ సుమంత్, రామారావు, నారపురెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాస్, కృష్ణారెడ్డి, చంపసాల వెంకట్, ఏనుగు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవి గెలుపు పక్కా

**-గోపాల్పేట్ మండలంలో ఎన్నికల ప్రచారం**
**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి**

తరంగాలు-గోపాల్పేట్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు పక్క అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి స్పష్టం చేశారు. గోపాలపేట్ మండలంలోని గ్రామాలలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, స్టేట్ ఏఐపిసి కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి, గోపాల్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంద్రాతి గణేష్ గౌడ్ తో కలిసి జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ లలో 5 ఐదు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేసిందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి డా. మల్లు రవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని గ్రామస్తులను కోరారు. నియోజకవర్గంలోని గ్రామాలలో ఇళ్లు లేని పేదలకు ఇండ్లు, అర్హులకు



పెన్షన్ లు, రేషన్ కార్డులను ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలికపాడు మాజీ ఎంపిటిసి శేఖర్, మాజీ ఉపసర్పంచ్ మునీంద్ర, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి, గోపాల్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంద్రాతి గణేష్ గౌడ్, ఉమ్మడి గోపాల్ పేట మాజీ జెడ్పిటిసి ఆర్. రాజేశ్వర్ రెడ్డి, ఉమ్మడి గోపాల్ పేట మాజీ ఎంపీపీ జానకిరామ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల ప్రవీణ్, ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, చెన్న రాములు, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న, అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్,మైనారిటీ యూత్ నాయకులు ఇర్ఫాన్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ్, ప్రధానకార్యదర్శి నరసింహ, దిలీప్ రాము, రవి,నవీన్, ప్రవీణ్, గోపాల్పేట్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**తరంగాలు-ముత్తారం :** మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన ఆలిశెట్టి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పరామర్శించి, మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నాడు అనంతరం చిత్రపటానికి పూలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళులర్పించారు. ఆయన వెంట. తాజా మాజీ సర్పంచ్ మెడబోని సతీష్. మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్. గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్,. మాజీ వార్డు సభ్యులు దొంతుల రాకేష్.సీనియర్ నాయకులు. దుండే రాజేశం.,అలిశెట్టి రామస్వామి. దుండె రాజేందర్.,మడ్డి అశోక్.,బక్కతట్ల రామ్మూర్తి. చిలివేరి లక్ష్మణ్.,అలిశెట్టి హరీష్. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కందాళకు బిగ్ షాక్..

-కాంగ్రెస్ గూటికి కందాళ రైట్ హ్యాండ్
-బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ
-కండువా కప్పి స్వాగతం పలికిన పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కూసుమంచి**

పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. కందాల రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా , ఈ రోజు ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# భరత్ ప్రసాద్ ను లక్ష ఓట్ల మెజారిటీ తో పార్లమెంట్ కు పంపాలి

- నాగర్ కర్నూల్ ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనం లో జిల్లా బీజేపీ నాయకులు చెవ్వ ప్రమోద్.



**తరంగాలు-నాగర్ కర్నూల్**

ఈరోజు నాగర్ కర్నూల్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలోఆర్యవైశ్య సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు ప్రమోద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో పురోగతి సాధించిందని, ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ ని పూర్తిస్థాయిలో భారత దేశంలో విలీనం చేశారని అదే స్ఫూర్తితో ఈ దఫా గెలిచిన తర్వాత పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని కూడా భారత్ స్వాధీనం చేసుకుంటుందని దానికోసం భారత దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరింత బలపరిచి 400 స్థానాలకు తగ్గకుండా ఇవ్వాలని ఆయన కోరారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం అనేది సగటు హిందువు చిరకాల కోరిక అలాంటి కోరికను కూడా నరేంద్ర మోడీ సారథ్యంలో మనం నెరవేర్చుకున్నామని ఇలాంటివి అనేకమైన కార్యక్రమాలు మూడోదఫా గెలిచిన తర్వాత జరుగుతాయి అని ప్రమోద్ తెలిపారు భరత్ ప్రసాద్ ప్రజా నాయకుడు, స్థానికుడు అని స్థానికంగా ఉండే నాయకుడని ఇతర పార్టీల అభ్యర్థులు స్థానికేతరులని కావున స్థానికంగా ఉండే అభ్యర్థిని ఎన్నుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ దఫా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా 400 స్థానాలు సాధిస్తుందని అందులో నాగర్ కర్నూల్ కూడా ఉంటుంది అని అన్నారు. భరత్ ప్రసాద్ కి నరేంద్ర మోడీ ఆశీస్సులు ఉన్నాయని నరేంద్ర మోడీ బలపరిచిన అభ్యర్థి భరత్ ప్రసాద్ ని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రసాద్ విజయం ద్వారా నాగర్ కర్నూల్ అనేక రంగాల్లో పురోగతి సాధిస్తుందని అభివృద్ధి కోసం భరత్ ప్రసాద్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..

-కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం
-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**తరంగాలు-ముత్తారం :** ప్రజా సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. గురువారం ముత్తారం మండలం లక్కారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ ఆస్తం గుర్తుపై ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్నారు. ఇండియా కూటమేనని ప్రధానిగా యువ నాయకులు రాహుల్ గాంధీకావడం ఖాయమన్నారు. ప్రజాసంక్షేమాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలు ప్రతి ఒక్క నిరుపేదకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వాజిద్ ఫాష, నంద్యాల కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహ సమావేశంలో

## గర్జించిన ఉమ్మడి గోపాల్ పేట మండలం

-ఎదుల రిజర్వాయర్ నియోజకవర్గానికి తలమానికం
-ఒక లక్ష 25వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ ది
-అడగకుండానే అవసరాలు తీర్చిన నాయకుడు కెసిఆర్
-సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**తరంగాలు-గోపాల్ పేట**

వనపర్తి జిల్లా గోపాల్ పేట ఉమ్మడి మండల ఎన్నికల సమావేశం స్థానిక పద్మావతి గార్డెన్ నందు జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి మా ప్రభుత్వం ప్రాదాన్యత ఇచ్చి రైతు కుటుంబాల జీవన ప్రమాణాలు ఉపాధి అవకాశాలు పెంచి రైతును రాజును చేసింది కెసిఆర్ అని అన్నారు. గ్రామాలలో వ్యవసాయం ద్వారా రైతులకుఉపాధి పరిశ్రమల ద్వారా 16లక్షల మందికి ఉద్యోగాలు ఐటీ ద్వారా 6లక్షల 30వేల మందికి మొత్తంగా 40లక్షల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించింది కెసిఆర్ అని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో బతుకులు ఆగం చేసింది కాంగ్రెస కెసిఆర్ సంక్షేమ పథకాలకు మించి ఇస్తామని చెప్పి మోసం చేసింది అని అన్నార రైతుభీమ రూ. 10 లక్షలుఅని రైతు బంధు రూ. 15 వేలు అని,రుణ మాఫీ రూ. 2 లక్షలు అని,ఆసరా పింఛన్లు రూ. 4 వేలు అని,ప్రతి మహిళలకు రూ. 2500 అని,ఉచిత కరెంటు అని,గ్యాస్ సబ్సిడీ అని,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారమని,యువతులకు స్కూటీలని,యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి అని మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అందుకే హామీలు విస్మరించిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టి కెసిఆర్ కు అండగా నిలవాలని అన్నారు. అత్యంత ప్రతిభావంతుడు ప్రవీణ్ కుమార్ ఈ పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రవీణ్ కుమార్ స్థానికుడని కెసిఆర్ మార్గదర్శనం ద్వారా 1000 గురుకులాలు స్థాపించి 10లక్షల విద్యార్థులను శాస్త్రవేత్తలు,డాక్టర్లు,ఇంజనీర్లు,విదేశాలలో ఉద్యోగాలు కలిపించిన మేధావి అని కొనియాడారు. కెసిఆర్ దీవించిన ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే నాకు అండగా నిలిచి అభివృద్ధికి కృషి చేస్తారని కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చాం మల్లు రవి పైరవీలకు ప్రాదాన్యత ఇచ్చి తన ఆస్తులు, అంతస్తులు సంపాదించుకొని ప్రజలను విస్మరించారు. రాములు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి మళ్ళీ వస్తున్నాడని అతనికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశములో మహిళలు విశేషంగా స్పందిస్తూ కాంగ్రెస్ హామీలు అమలు చేసేదాకా ఓటు వేయమని కెసిఆర్ కు అండగా ఉంటాం అని అన్నారు.

# ప్రజల మేలు కోరే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి..



**తరంగాలు-ముత్తారం**

ప్రజల మేలుకోరే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ముత్తారం వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడుతూ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలల్లోనే ప్రజల వద్ద నమ్మకం కోల్పోయిందన్నారు. ప్రజలందరూ ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట ముత్తారం గ్రామం శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి.బేధ సంపత్. చల్ల రాజేందర్. చల్ల సమ్మయ్య. రాగుల రవీందర్. రాగుల రాజేశం. కలవైన బాలమల్లు. తూటి లచ్చయ్య.అమ్ము కుమార్. మారం రామ్ రెడ్డి.పరుపాటి వీరారెడ్డి.ఆల్గం రాజయ్య. మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక లారీ సీజ్

**తరంగాలు-చిన్నకోడూరు**



ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసినట్లు చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భూపాలపల్లి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకతో వస్తున్న లారీ నెం. టిఎస్ 36టిఎ 2169 ని పట్టుకొని కేసు నమోదు చేసుకొని సీజ్ చేసినట్లు చిన్నకోడూరు ఎస్ఐ తెలిపారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



**తరంగాలు-జూలపల్లి**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. జూలపల్లి ఎస్సై ఎన్. శ్రీధర్ కథనం ప్రకారం కాచాపూర్ గ్రామానికి చెందిన పుట్ట ప్రశాంత్ (32) రోజు లాగానే ట్రాక్టర్ పనిలో భాగంగా వరి కోత మిషన్ హార్వెస్టర్ నుండి వడ్లను చేరవేసే క్రమంలో ఉర చెరువు శివారు ప్రాంతంలో అదుపుతప్పి చిన్న కల్వర్టుపై ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు .మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం ఈ సంఘటనతో కాచాపూర్ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# దమ్ముంటే తనతో చర్చకు సిద్ధం కావాలి

-ప్రియాంకకు సవాల్ చేసిన కేంద్రమంత్రి స్మృతి



**తరంగాలు-అమేఠీ,**
దమ్ముంటే తనతో చర్చకు ఎక్కడైనా సిద్ధం కావాలని, అందుకు సమాధానం ఇస్తానని కాంగ్రెస్ నేత ప్రియాంకకు స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం హోరా హోరీగా సాగుతోంది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి కేంద్ర మంత్రి, అమేఠీ బీజేపీ ఎంపీ అభ్యర్థి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమని స్మృతి ఇరానీ స్పష్టం చేశారు. అందులోభాగంగా ఏ టెలివిజన్ చానెల్‌లోనైనా.. ఏ యాంకర్ సమక్షంలోనానై... ఏ అంశంపైన అయినా ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు స్మృతి ఇరానీ సవాల్ విసిరారు.అయితే ఈ చర్చలో ఓ వైపు తాము కూర్చుంటామని.. మరోవైపు వీరిద్దరు కూర్చుంటే.. మీరు చేస్తున్న ఆరోపణలకు తాము సమాధానం ఇస్తామన్నారు. అయితే వీరి ఆరోపణలకు, సందేహాలకు సమాధానం ఇచ్చేందుకు తమ పార్టీ అధికార ప్రతినిధి సుదాంశు త్రివేది సరిపోతారని ఈ సందర్భంగా స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ప్రధాని మోదీపైన ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో స్మృతి ఇరానీ ఈ విధంగా స్పందించారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి స్మృతీ ఇరానీ మరోసారి బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే 2019 ఎన్నికల్లో ఆమె చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీ ఓటమిపాలయ్యారు. అయితే ఈ సారి రాహుల్ గాంధీ.. అమేఠీ నుంచి కాకుండా రాయ్‌బరేలి నుంచి పోటీకి దిగారు. అమేఠీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కేఎల్ శర్మను ఆ పార్టీ అధిష్టానం బరిలో దింపింది. గాంధీ కుటుంబానికి అమేఠి కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటిది ఆ స్థానం నుంచి గాంధీ కుటుంబంలోని వారు కాకుండా.. బయట వారు బరిలో దిగడంతో ఈ అంశంపై బీజేపీ ఆరోపణలు సందించింది. ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ ఓటమిని ఒప్పుకున్నట్లు అయిందని బీజేపీ ఆరోపించింది. మరోవైపు రాయ్‌బరేలీలో ఆమె సోదరుడు రాహుల్ గాంధీ గెలుపు బాధ్యతను ప్రియాంక గాంధీ భుజానికి ఎత్తుకున్నారు. ఆ క్రమంలో నియోజకవర్గం లోని రాహుల్ గెలుపు కోసం.. పకడ్బందీ వ్యూహం, ఎన్నికల నిర్వహణ, ప్రచారంకు సంబంధించిన అంశాల్లో ప్రియాంక తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఇక గత ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి సోనియాగాంధీ గెలుపొందారు. కానీ ఆమె ఇటీవల రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎన్నికయ్యారు. దీంతో ఆ స్థానం నుంచి రాహుల్ బరిలో దిగారు. ఆయనకు ప్రత్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ మరోసారి తమ అభ్యర్థిగా బరిలో దింపింది. గత ఎన్నికల్లో సైతం సోనియా గాంధీపై దినేష్ ప్రతాప్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలైన విషయం విధితమే.

# అమనగల్లు బిఆర్ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

-పార్టీ కండువకప్పి ఆహ్వానిస్తున్న కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తరంగాలు-ఆమనగల్లు**
రంగారెడి జిల్లా.అమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.అమనగల్లు మున్సిపల్ పరిధిలోని 9వ.వార్డు కౌన్సిలర్ సోనా జైరామ్ నాయక్ గురువారం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి .నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు.రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కౌన్సిలర్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు.రవి గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు మనయ్య. మాజీ గ్రంధాలయ డైరెక్టర్ జంగయ్య. అమనగల్లు మండల వైస్ ఎంపీపీ అనంత రెడ్డి.నాయకులు విజయ్ రాథోడ్.చిన్న మైసయ్య.కాలే మలయ్య.జలాల్.కొప్పు జంగయ్య. పులికంటి మైసయ్య. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# మల్లు రవి గెలుపుతోనే నాగర్ కర్నూల్ అభివృద్ధి

-కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా..
- పట్టణ కాంగ్రెస్ పార్టీ నేత చుక్క రాజు ఎన్నికల ప్రచారం



**తరంగాలు-వనపర్తి**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒకటవ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ నేత చుక్క రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటి ఇంటికి నమూనా బ్యాలెట్ ను చూపుతూ ప్రచారం నిర్వహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు మల్లు రవి కు మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశీలకుడు గంధం కృష్ణ బాబు, వంశమోని మోహన్, ఆర్.టి. కిరణ్, పోలేపల్లి మోహన్ రాజ్, సూగురు భాస్కర్, జక్కుల మహి, బోయ నరసింహ , కొమ్ము నరసింహ, సత్యం,చుక్క చింటూ,మహిళా నాయకురాలు, జ్యోతి, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల దాడిలో యువకుడు మృతి



**తరంగాలు-అమ్రాబాద్**
తేనెటీగల దాడిలో యువకుడు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో చోటుచేసుకుంది..గ్రామానికి చెందిన తారక్(22) అనే యువకుడు తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ తో భూమిని దున్నుతున్న క్రమంలో చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా తారక్ పై దాడి చేయడంతో వాటి నుంచి తప్పించుకునే క్రమంలో పరిగెత్తుకుంటూ వెళ్ళతుండగా పొలంలో బోర్లపడి మృతి చెందాడు..తారక్ అవివాహితుడు..తారక్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..కుటుంబసభ్యులు కన్నీటి పర్యతమయ్యారు..

# మెదక్‌లో వెంకట్రామిరెడ్డి దే విజయం

-రెండు,మూడో స్థానాలకు కాంగ్రెస్, బిజెపి పోటీ
-బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధీమా



**తరంగాలు-సిద్దిపేట,**
తెలంగాణలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఐదు నెలల కాలంలోనే రేవంత్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత తెచ్చుకుందని అన్నారు. బీజేపీ తెలంగాణకు మొండిచేయి చూపించిందని ఆరోపణలు చేశారు. ఆ పార్టీ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తుందని విమర్శించారు. గురువారం హరీశ్‌రావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం బీజేపీనా, కాంగ్రెస్సా అనేది ఆ పార్టీలే తేల్చుకోవాలని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణలో బీజేపీ మతం పేరిట ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. మత రాజకీయాలు తెలంగాణలో నడవవని మందలించారు. కాంగ్రెస్ చేసింది చెబితే అభ్యంతరం లేదని కానీ చేయనివి కూడా చెబుతూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, రుణమాఫీ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దేవుళ్లమీద ఒట్లు పెడుతున్నారని.. ఇప్పుడు కూడా చెబుతున్నా పంద్రాగస్టులోగా ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామాకు తాను సిద్ధమని హరీశ్‌రావు మరోసారి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన సవాల్‌ను స్వీకరించకుండానే డైలాగ్‌లు కొడుతున్నారని సెటైర్లు విసిరారు. పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తూ కేసీఆర్ పట్ల రేవంత్ అనుచితంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. హిందువుల ఆస్తులు ముస్లింలకు ఇవ్వడం జరగదని.. రిజర్వేషన్లు తొలగించడం జరగదని చెప్పుకొచ్చారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం రివర్స్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని ప్రకటించారు. ఈ రోడ్ షో ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఉంటుందని వెల్లడించారు.

# మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేద్దాం..

**తరంగాలు-వనపర్తి**



లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.. సీపీఐ మోడీ హాయంలో ఆకాశాన్నింటిన ధరలు. ధరలను అదుపు చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం.. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అని సీపీఐ ప్రశ్న.. రాజనగరం లో గురువారం కాంగ్రెస్. సిపిఐ శ్రేణులు డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ జె రమేష్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు విపరీతంగా 400% పెరిగాయని ధరలను అదుపు చేయడంలో బిజెపి సర్కార్ పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేసి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు దారాదత్తంగా అప్పజెప్తున్నారని ఎల్ఐసి లాంటి ఆదాయపరమైనటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను కూడా ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. బిఆర్ఎస్ పాలన కూడా మొత్తం నిరంకుశత్వంగా కొనసాగిందని. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టే అని తెలిపారు. ధరలు తగ్గాలంటే బిజెపి ఓడిపోవాలని బిజెపి ఓడిపోవాలంటే ఇండియా కూటమి ని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజనగరం కార్యదర్శి కృష్ణయ్య,సిపిఐ నాయకులు చిన్న కురుమయ్య,చిలుక కృష్ణయ్య, సాగర్, రాజు,రాములు విష్ణు,చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లపాటు దోచుకున్న బిఆర్ఎస్

-ఆరుగ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్
-ప్రచారంలో బిజెపి నేత కిషన్ రెడ్డి విమర్శలు



**తరంగాలు-హైదరాబాద్,**
రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసినా వృథానేనని అన్నారు. ఎందుకంటే కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని సమర్థంగా ముందుకు తసీఉకుని వెళ్లగల సమర్థ నాయకుడు మోడీ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించాలని, మోదీని మరోసారి ప్రధానిగా గెలిపించాలని ఆయన కోరారు. గురువారం నాంపల్లి నియోజకవర్గంలో ఆయన ప్రచారం నిర్వహించారు. జైన్‌మందిర్ తాళ్లగడ్డ వద్ద ప్రారంభమైన ప్రచార యాత్ర శారదనగర్, నవోదయకాలనీ, హుడాకాలనీ, శ్రీరామ్‌నగర్, రేతిబౌలి, మిలాన్ టాకీస్, కుమ్మరవాడి మీదుగా ఇందిరానగర్, బోయగూడ కమాన్, బజార్‌ఘాట్, గోకుల్ నగర్, గోల్కొండ హోటల్, పెన్షన్ ఆఫీస్, శ్రీరామ్‌టెంపుల్, హైమద్‌నగర్ వరకు సాగింది. యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## కరెంట్ కోతలపై ..కాంగ్రెస్ కోతలు


### –ఇన్వర్టర్లు సిద్ధం చేసుకోవాలంటూ కెటిఆర్ ట్వీట్



**తరంగాలు–హైదరాబాద్,**

రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. ఎండలు మండిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతన్న వేళ ఎడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. రాష్ట్రంలో డిమాండ్‌కు సరిపోయినంతగా విద్యుత్ సరఫరా అవుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతున్నప్పటికీ కరెంటు కోతలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ప్రజలంతా ఇన్వర్టర్లు, చార్జింగ్ బల్బులు, క్యాండిళు,, జనరేటర్లు, పవర్ బ్యాంకులు, టార్చిలైట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఇవే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది బీఆర్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్ సర్కార్ అని గుర్తుంచుకోవాలన్నారు. మే 13న ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు.

## పొలంలో మంటలు..రైతు మృతి



**తరంగాలు–వరంగల్,**

మక్కజొన్న కొయ్యలు కాల్చుతూ ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు(65)తన వ్యవసాయ భూమిలో మక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టాడు. అనుకోకుండా మంటలు వ్యాపించి పక్కనే మరో రైతుకు చెందిన ఆయిల్ పామ్ తోటకు వ్యాపించాయి. దీంతో మంటలను ఆర్పేందుకు వెళ్లిన పాపారావు ప్రమాదవశాత్తు అదే మంటల్లో చిక్కుకొని ఊపిరాడక సజీవ దహనమయ్యాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ప్రభుత్వం దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ అరుణ్‌కుమార్ తెలిపారు. పాపారావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పొలంలో మంటలు..రైతు మృతి

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

### --పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తరంగాలు–పెద్దవంగర**



కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దవంగర గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆమె కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, త్వరలో రైతులకు రుణమాఫీ, మహిళలకు ప్రతీ నెల రూ.2500 నగదు అందిస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. మతోన్మాద బీజేపీ తో దేశానికి ప్రమాదకరమని, రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోనగిరి లింగమూర్తి, ఎండీ ఇబ్రహీం, చెరుకు యాకయ్య, జలగం సోమయ్య, చిలుక సోమయ్య, అనపురం చంద్రమౌళి, చిలుక బిక్షం ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, సంకెపల్లి రవీందర్ రెడ్డి, శ్రీరాం జగదీష్, సలిదండి సుధాకర్, అనపురం యాకయ్య, చెరుకు అభిరామ్, చిలుక రఘు, రామచంద్రు, మల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ

### –14కు వాయిదా వేసిన సిబిఐ కోర్టు

**తరంగాలు–హైదరాబాద్,**



ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ నెల17 నుంచి జూన్ 1 వరకూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్‌లో కుమార్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్తుల కేసులో విచారణ జరుగుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరుపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14 కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటన ప్రణాళిక బయటకు వచ్చింది. అది కాస్తా ఏపీలో చర్చనీయాంశంగా మారింది. బెయిల్ షరతుల్లో సీబీఐ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న నిషేధం ఉంది. ఈ క్రమంలోనే కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ ఈ నెల 6న నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఆ కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం విచారణ చేపట్టారు. కుటుంబ పర్యటన నిమిత్తం ఇంగ్లండ్ , స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని జగన్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేశారు. నేడు సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈ నెల 14కు వాయిదా వేసింది.

# ఓటేస్తే..కాటేసే రకం జగన్

### –రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్
### –కురుపాం సభలో చంద్రబాబు విమర్శలు

**తరంగాలు–పార్వతీపురం,**



ఈ ఎన్నికల్లో వైకాపా ఫ్యాన్ ముక్కలవడం ఖాయం అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. వైకాపావి నవరత్నాలు కాదు.. నవమోసాలని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తు న్నామని చెప్పారు. రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయి. దళిత, గిరిజన ద్రోహి.. జలగ జగన్. ఓటేసిన వారిని కాటేసే రకం ఆయనది. ఏకలవ్య మోడల్ స్కూళ్లను నిర్వీర్యం చేశారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్‌ను దోచుకున్నారు. విద్యుత్ ఛార్జీలతో పాటు అన్ని ధరలనూ పెంచేశారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపుల్లేవు. ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోంది. ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. జగన్ మీ బిడ్డ కాదు.. రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. జాబు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి మంత్రి బొత్స సత్తిబాబు ఊడిగం చేస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఉత్తరాంధ్రాను బొత్స కుటుంబం దోచుకుందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవినీతిపరుడనే స్థాయా బొత్సది కాదని హితవు పలికారు. మీకు దమ్ముంటే ప్రధాన మంత్రిని మీ జగన్ రెడ్డి విమర్శించి చూడమను అని అన్నారు. బొత్స పనైపోయిందని చంద్రబాబు అనగానే జనం కేరింతలు కొట్టారు. జగన్ రెడ్డి తెచ్చినవి నవ రత్నాలు కాదు అవి నకిలీ రత్నాలని ఎద్దేవా చేశారు. చీపురుపల్లిలో జన సునామీ చూసి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

### –కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునుగుతాం..,
### –డాక్టర్ ప్రత్యూష, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్

**తరంగాలు–గణపురం**



తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం అని కాంగ్రెస్ మాటలు నమ్మి చేతి గుర్తు కు ఓటేస్తే నట్టేట మునుగుతామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా డాక్టర్ ప్రత్యూష ,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, గణపురం ఎంపీపీ కృష్ణ నాయక్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ లు గణపురం మండలంలోని మహ్మద్ హుస్సేన్ పల్లి, వెంకటాంపల్లి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామాలలో చెరువులు నింపి రైతులను ఆదుకొన్నది మన నిరంజన్ రెడ్డి అని అన్నారు. నిరంజన్ రెడ్డి హయాములో ఘనపూర్ మండలానికి సాగునీరు,మంచినీరు ఇచ్చి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసారు అందుకే నిరంజన్ రెడ్డి బలపరిచిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు ప్రతి ఒక్కరు ప్రశ్నించారని అన్నారు.మన ప్రాంత సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ రెడ్డి,సురేందర్,అంజి రెడ్డి,నిర్మలమ్మ, ,కాసినాథ్, చెన్నారెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి,అమరేందర్, మహేష్ ,శ్వేత,అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల బీఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మకండి

### -వనపర్తి లో ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదు
### -ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోంది..
### -11న పెబ్బేరు మున్సిపల్ కేంద్రానికి మల్లు భట్టి విక్రమార్క రాక
### - పెద్దమందడి ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**తరంగాలు–పెద్దమందడి**



పదేళ్లు కేంద్రంలో పదవిలో ఉన్న బిజెపి,పదేళ్లు రాష్ట్రంలో పాలనలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు కేవలం అబద్ధపు హామీలతో పబ్బం గడుపుకున్నారే తప్ప నిరుపేదల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఇలాంటి అబద్ధపు పార్టీలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గురువారం ఖిల్లా గణపురం మండలం, పెద్దమందడి మండలాలలోని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ, కార్నర్ మీటింగ్ లతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం వనపర్తి నియోజకవర్గం లోని గ్రామాలలో, మున్సిపల్ వార్డులలోనీ ప్రజలను కలిశామని అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల నుండి వచ్చిన స్పందన కంటే ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రజల స్పందన చాలా బాగుందని అన్నారు. శుక్రవారం సాయంత్రం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ విత్ ఫ్యామిలీ తో కార్నర్ మీటింగ్ ను నిర్వహించబోతున్నామని అదేవిధంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు పెబ్బే మున్సిపల్ కేంద్రంలో నిర్వహించే కార్నర్ మీటింగ్ కు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నారని ఈ మీటింగ్ లకు వనపర్తి నియోజకవర్గం లోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావా పిలుపునిచ్చారు

# చిన్న డ్రస్‌లో పెద్ద పాప.. అదరగొట్టిన ప్రియా ప్రకాష్



ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్ ఉంటారు. కానీ ఈ అమ్మడు ఒకే ఒక్క సీన్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. అలాగే ఎక్కడ చూసినా ఆమె కనిపించేలా చేసుకుంది. ఆ అమ్మడే ప్రియా ప్రకాష్ వారియర్. ఓరు అధార్ లవ్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. మలయాళంలో తెరకెక్కిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. తెలుగులోనూ ఈ సినిమాను రిలీజ్ చేశారు. ఇక్కడ కూడా అంతగా హిట్ అవ్వలేదు ఈ సినిమా. ఇక తెలుగులో చెక్ అనే సినిమాలో నటించింది ప్రియా ప్రకాష్ వారియర్. ఈ సినిమా వచ్చింది కూడా చాలా మందికి తెలియదు. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది కానీ అనుకున్నంత సక్సెస్ అందుకోలేకపోయింది. ఆతర్వాత ఇటీవలే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోలుగా నటించిన బ్రో సినిమాలో తేజ్ సిస్టర్ గా కనిపించింది. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది. ఇప్పుడు తెలుగు అవకాశాల కోసం ఎదురుచూస్తుంది ఈ చిన్నది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. హాట్ హాట్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్

# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరవడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔ౹రజీ ఘూర౹బిబా), అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ఘూ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




# సికిందర్‌ఆఫర్ అందుకున్న రష్మిక




స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అద్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సాయిపల్లవి బర్త్‌డే.. విషెస్ చెప్పిన తండేల్ టీమ్



సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.




# ముగ్గురు స్నేహితుల కథే..కృష్ణమ్మ

నటుడు సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ' ఈ శుక్రవారం విడుదలవుతోన్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు. 'ఇది ముగ్గురు స్నేహితుల కథ. మంచి జీవితం కోరుకునే ఆ ముగ్గురి కల చెదిరితే వారు ఏం చేశారనేది సినిమా కథాంశం. ఈ సినిమాలో వించిపేట భద్ర అనే క్యారెక్టర్‌లో నటించాను. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఈ రోల్‌ను డిజైన్ చేశారు. ఇందులో లుక్ వేరియేషన్స్ ఉంటాయి, ఆ మేకోవర్ కోసం చాలా కష్టపడ్డాను. సినిమా చూసేటప్పుడు ప్రేక్షకులకు ఈ పాత్రతో ఒక ఎమోషనల్ ట్రావెల్ ఏర్పడుతుంది' అని చెప్పారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com